


# పంచాయతీలకు పూర్వ వైభవం

- పల్లె పండుగతో గ్రామాభివృద్ధి
- గ్రామ సచివాలయం, కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే
- రూ.40 లక్షలతో సిసి రోడ్ల,మినీ గోకులం ఇంటింటికి కుళాయిలు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన: ఎమ్మెల్యే బీవీ





**ఎమ్మిగనూరు, అక్టోబరు 15(నవభూమి):**గత ఐదేళ్లు పాలనలో నిర్వీర్యమైన పంచాయతీ వ్యవస్థకు పూర్వ వైభవం తీసుకొచ్చి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకే పల్లె పండుగ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి పాల్గొనేందుకు వచ్చినా ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి కు గ్రామ ప్రజలు టీడిపి నాయకుడు ఖాసీం వల్లి,ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. తెదేపా నాయకులు ఖాసిం వలి ఆధ్వర్యంలో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు.నందవరం మండల పరిధిలో మాచాపురం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులతో సిసి రోడ్లు, మినీ గోకులం, భూమి పూజ చేశారు. నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, కార్యాలయాలను ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి,మాట్లాడుతూ, ప్రజలకు మంచి చేయాలని మంచి భవిష్యత్తు ఇవ్వాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయం ఈ ప్రగతికి అండగా పల్లెలకు పండుగ అన్నారు.గ్రామంలో జల జీవన్ మిషన్ కింద 40 లక్షల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందని అతి త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు.ప్రతి ఇంటింటికి 480 కొళాయిలు ఇచ్చి స్వచ్ఛమైన త్రాగునీరు ఇచ్చేటటువంటి కార్యక్రమానికి నాంది పలుకుతామని తెలిపారు.పల్లెప ండగ- పంచాయతీ వారోత్సవాలు జరుగనున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘ నిధులను విడుదల చేసిందని తెలిపారు.గత వైసిపి పాలనలో ఐదేళ్లపాటు గ్రామీణ ప్రాంతాలు కనీస మౌలిక సదుపాయాలుకు నోచుకోక అద్వాన పరిస్థితికి చేరుకుందన్నారు.గ్రామాల్లో తాగునీరు,విద్యుత్తు, రహదారులు వంటి కనీస మౌలిక సదుపాయాలు కూడా నోచుకోకపోవడంతో ప్రజలు దుర్భర పరిస్థితిలు ఎదుర్కొన్నారు అన్నారు.ఇప్పుడు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామంటూ తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు రైతులకు ఉపయోగపడేలా అభివృద్ధి పనులను చేపట్టనున్నట్టు తెలిపారు.పల్లెలకు పూర్వ వైభవం తెచ్చేందుకే పల్లె పండుగ పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో మండలధికారులు ఎంపీడీవో పుల్లయ్య, తహసిల్దార్, శ్రీనివాసులు, వెలుగు ఏపీయం రాఘవేంద్ర, సీసీ మల్లేష్,ఏపీవో శ్రీనువాసులు, ఏవో స్రవంతి, ఆర్ఐ జెర్మియ, ఆర్డబ్ల్యూయస్ డిఈ,ఏఈ, వీఆర్వో కొండన్న, గ్రామ సర్వేయర్ హనుమంతు, టీడిపి మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి, బండే గురుస్వామి,ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు దావీదు, మండల కన్వీనర్ చిన్న రాముడు,ధర్మపురం గోపాల్, ఖాసింవలి, ఐ టిడిపి మండల అధ్యక్షుడు వీరేష్, మిట్టసోమాపురం వీరేష్, మాచాపురం షేక్షావలి, గ్రామ సచివాలయ అధికారులు,పోలీసులు పాల్గొన్నారు.

# పల్లె పండుగతో గ్రామాల అభివృద్ధి

- పార్టీ ఇన్ చార్జీ రాఘవేంద్ర రెడ్డి
- గ్రామాల్లో కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో పల్లె పండగ కార్యక్రమం



కౌ తాళం, అక్టోబర్ 15(నవభూమి న్యూస్ ): పల్లె పండుగ కార్యక్రమం ద్వారాగ్రామాల్లోని సమస్యలు పరిస్కారమవుతాయని మంత్రాలయం నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జీ రాఘవేంద్ర రెడ్డి అన్నారు. గ్రామాల రూపురేఖలను, మార్చే అద్భుతమైన నిర్ణయమే ఈ సీసీ రోడ్ల నిర్మాణం అని సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య పేర్కొన్నారు.మండలంలోని ఎరిగేరి, కామవరం, ఉరుకుంద గ్రామాలలో సిసి రోడ్లను శంకుస్థాపన చేశారు. మంత్రాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి, మండల నాయకులు చూడి ఉలిగయ్య, వెంకటపతి రాజు ,సురేష్ నాయుడు, అడివప్ప గౌడ్, టిప్పు సుల్తాన్, ఎంపీడీవో ,ఎమ్మార్వో, ఏపీవో , పంచాయతీరాజ్ ఏఈ పాల్గొన్నారు. అనంతరం రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎరిగేరి కి సంబంధించిన సిసి రోడ్డుకు ఆరు లక్షలు, కామవరం కు సంబంధించిన సీసీ రోడ్డుకు 10 లక్షలు, ఉరుకుంద గ్రామానికి సంబంధించిన సీసీ రోడ్డుకు 14 లక్షలు ఎస్టిమేట్ చేసి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న ఎన్నో మంచి పనులలో అత్యధికంగా గ్రామ ప్రజలకు ఉపయోగపడే పనమనులు చేపడతామన్నారు. సిమెంట్ రోడ్డు అని వర్షాలు వస్తే చల్లచెదురు అయినా మట్టి రోడ్లు అక్కడ నిలిచిపోయిన వర్షపు నీరు వల్ల పెరుగుతున్న దోమల వల్ల ఎంతోమంది డెంగ్యూ, మలేరియా జబ్బులకు గురి కాకుండా ప్రతి గ్రామానికి సిసి రోడ్డు అవసరమని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీసుకున్న ఈ అద్భుతమన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఎరిగేరి నాయకులు రామలింగ, గిడ్డయ్య, బసవరాజు ఉరుకుంద నాయకులు మహాదేవ చిరంజీవి తాయప్ప, కామవరం నాయకులు రంగస్వామి, తిక్కన్న నబి జాకీర్, కుటుంబ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యం





# పల్లె ప్రగతికి బాటలు వేస్తాం - మునుపెన్నడూ లేని విధంగా పంచాయతీలను తీర్చిదిద్దుతాం



## మరో 48 గంటల పాటు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

### నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్



**నెల్లూరు,అక్టోబర్ 15,(నవభూమి)::** నెల్లూరు, జిల్లాలో మరో 48 గంటల పాటు అందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తెలియజేశారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో గడచిన 24 గంటల్లో 80 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదయిందన్నారు.జిల్లాలో 11 మండలాల్లో 100 మిల్లీమీటర్లు పైగా వర్షపాతం నమోదయిందన్నారు.జిల్లాలో భారీ వర్షాల వల్ల ఎక్కడ కూడా ప్రజల ప్రాణ ఆస్తి నష్టం జరగలేదన్నారు.జిల్లాలో ప్రజలందరూ కూడా మరో 48 నుండి 72గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు.భారతీయ వాతావరణ శాఖ మరో 48గంటల పాటు భారీ వర్షాలు కురుస్తాయని సూచనల మేరకు ప్రజలందరూ కూడా జాగ్రత్తగా ఉండాలన్నారు.జిల్లాలో భారీ వర్షాలను ఎదుర్కొనేందుకు యంత్రాంగం అంతా కూడా సిద్ధంగా ఉందన్నారు.జిల్లాలో అధికారులందరూ కూడా పనిచేసే చోటే ఉండాలని ఆదేశాలు జారీ చేశామన్నారు.జిల్లాలో లోతట్టు ప్రాంతాల ప్రజలను అవసరమైన చోట సురక్షిత ప్రాంతాలకు తరలించామన్నారు.ఇతర లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను తరలించడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు.జిల్లాలో కావలి,ఆత్మకూరు,సంగం మండలాలలో తుఫాను పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.పునరావాస కేంద్రాలలో ప్రజలకు ఆహారం, త్రాగునీరు, పాలు అన్ని రకాల సౌకర్యాలు అందించడానికి తీసుకున్నామని ఆయన చెప్పారు. తుఫాను నేపథ్యంలో కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామన్నారు. తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు సహాయం కొరకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశామన్నారు.జిల్లాలో సోమశిల జలాశయం 78 టీఎంసీల సామర్థ్యం ఉందని,ప్రస్తుతం 52 టీఎంసీ లు ఉన్నాయని,వర్షాల వల్ల ఎలాంటి ఇబ్బంది లేదని తెలియజేశారు.

## తహసిల్దార్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు





**బాపట్ల అక్టోబర్15.( నవభూమి ప్రతినిధి ):** బాపట్ల తాహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన షేక్ సలీమా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డిని వారి కార్యాలయంలో టిడిపి నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో రెండు ఫోటోలు పెట్టి టిడిపి బాపట్ల మండల మహిళా అధ్యక్షురాలు కాగిత నాగభూషణకుమారి, పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి ఆడే వంశీ, టిడిపి పట్టణ ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్, 33 వ వార్డు టిడిపి ప్రెసిడెంట్ ఐనంపూడి షాలెం రాజు, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు దారా అశోక్, మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బడుగు యోహాను, మార్పు ఆనంద్, బాజి, పాముల వరదానం తదితరులు ఉన్నారు.

# అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యం

■ఉల్లాస్ కార్యక్రమాన్ని పక్కాగా అమలుచేయాలి

■జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

■సంబంధిత జిల్లా స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం



**నెల్లూరు,అక్టోబర్ 15,(నవభూమి)::** అక్షరాస్యతతోనే అన్ని రంగాలలో అభివృద్ధి సాధ్యమని జిల్లా కలెక్టర్ ఆనంద్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఉల్లాస్ కార్యక్రమానికి సంబంధించి జిల్లా స్థాయి అధికారులతో కలెక్టరేట్లోని తన చాంబర్లో మంగళవారం కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం అమలుకు జిల్లాకు 19,178 మంది నిరక్షరాస్యులను అభ్యాసకులకు తీర్చిదిద్దడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.15 సంవత్సరములు పైబడి ఉన్న నిరక్షరాస్యులు అలాగే గతంలో మధ్యలో బడి మానేసినటువంటి వారు ఈ కార్యక్రమం ద్వారా చదువు నేర్చుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమం ముఖ్యంగా స్వయం సహాయక బృందంలో ఉన్న చదువురాని మహిళలు,ప్రభుత్వ పాఠశాలలో పని చేసే ఆయాలు,వంట చేసేవారు, హెల్పర్లు అలాగే ప్రభుత్వ పాఠశాలలో రాత్రి వాచ్మెన్ గా పనిచేస్తూ చదువురాని వారి కోసం, అంగన్వాడీ కేంద్రాలలో పని చేసే నిరక్షరాస్యులైన ఆయాల కోసం రూపొందించబడిందని చెప్పారు. ఇది చాలా మంచి కార్యక్రమం అని,ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సంస్థలలో పనిచేసే చదువురాని వారు మొట్టమొదట చదువు నేర్చుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమం ఆరు నెలల పాటు నిర్వహించనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమం ద్వారా ఫంక్షనల్ లిటరసీ,ఫైనాన్స్ లిటరసీ డిజిటల్ లిటరసీ మీద ఎక్కువ కేంద్రీకృతం చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి సంబంధించి సర్వే,మ్యాచింగ్ బ్యాచింగ్ ఈ నెల 24వ తేదీకి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అక్షరాస్యత కేంద్రాల నిర్వహణ కోసం అంగన్వాడీ కేంద్రాలను వినియోగించుకునేందుకు అనుమతి ఇవ్వవలసిందిగా పిడి ఐసీడీఎస్ ను ఆదేశించారు. ప్రభుత్వ,ఎయిడెడ్ పాఠశాలలో పనిచేసే చదువురాని ఆయాలను,వంట చేసే వారిని,రాత్రి వాచ్మెన్‌లను గుర్తించి వారికి ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి చేకూర్చాలని జిల్లా విద్యాశాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పిడి డిఆర్డిఏ నాగరాజ కుమారి,పిడి ఐసిడిఎస్ హేనాసుజన్,జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు,జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి సదారావు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### ఏపీవిబిఎస్ మెమోరాండం

**ఎమ్మిగనూరు,అక్టోబర్ 15 (నవభూమి):** ఈ నెల 17 న కూటమి రాష్ట్ర ప్రభుత్వం అధికారకంగా వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహిస్తున్నారు. ఎమ్మిగనూరుటౌన్ పోలీస్ స్టేషన్ ఎమ్మార్వో ఆఫీస్ రూరల్ పోలీస్ స్టేషన్ ఎంఈఓ ఆఫీస్ నందవరం మండలం.పోలీస్ స్టేషన్ ఎమ్మార్వో ఆఫీస్ ఎంఈఓ ఆఫీస్ ఎండిఓ ఆఫీస్ ప్రభుత్వ కార్యాలయాల్లో తప్పకుండా వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర కార్యదర్శి వాల్మీకి రాముడు,జిల్లా కార్యదర్శి రమేష్,ఎమ్మిగనూరు మండల కార్యదర్శి బోయ గోవిందు,బోయ ఆనంద్ బోయ రంగారెడ్డి బోయ రామప్ప బోయ నరసింహులు బోయ చిన్న నరసింహులు బోయ తిమ్మయ్య బోయ.పులి కొండ,తదితరులు తెలియజేయడం జరిగింది.

## ఎటపాక సచివాలయానికి రెండు లక్షల రూపాయల ఖరీదైన ట్రాక్టర్ ట్రక్కును అందజేసిన జమల్ ఖాన్

**ఎటపాక నవభూమి న్యూస్ :-** ఎటపాక సచివాలయానికి రెండు లక్షల రూపాయల విలువ చేసే ట్రక్కును జేకే సిటీ ట్రస్ట్ చైర్మన్ మొహమ్మద్ జమాల్ ఖాన్ మంగళవారం సచివాలయ సిబ్బందికి అందజేశారు. ఇటీవల సచివాలయ పరిసర ప్రాంతాల్లో ట్రాక్టర్ ట్రక్కు లేని కారణంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడం ఇబ్బందిగా ఉందని తమ సచివాలయానికి ఒక ట్రక్కును అందజేయాలని గతంలో ఏటపాక పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు జమాల్ ఖాన్ను కోరగా తాను ట్రక్కును కొనుగోలు చేసి సచివాలయం వారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటిస్తూ పరిసరాలను ఆరోగ్యవంతంగా ఉండేలా చూసుకోవాలని, కేవలం ప్రభుత్వ అధికారులు మాత్రమే కాకుండా ప్రజలు కూడా సహకరిస్తూ స్వచ్ఛభారత్ అనే మంచి కార్యక్రమానికి తన వంతు సహాయంగా ఈ ట్రక్కును అందజేయడం జరిగిందని తెలిపారు. అందరి ఆరోగ్యమే మనందరి కర్తవ్యమని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కారా వెంకటేశ్వర్లు, సచివాలయ ఈవో పద్మావతి, జెకె సిటీ సభ్యులు జావేద్, జహెూర్, రాచూరి చంద్రశేఖర్ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యం: పల్లె పండుగ వారోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆనందరావు





**అమలాపురం. అక్టోబర్15.( నవభూమి ప్రతినిధి )** రాష్ట్రంలో ప్రతి పల్లె ల అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుంది అమలాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గం పరిధిలో పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాల కార్యక్రమంలో రెండవ రోజు భాగంగా అల్లవరం మండలం లోని ఓడలరేవు. బెండ మూరలంక. తుమ్మలపల్లి. మొగలమూరు. గోడిలంక. గోడి. గోడి తిప్ప. గ్రామాలలో జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే . అయిత బత్తుల ఆనంద్ రావు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం పల్లెలను నిర్లక్ష్యం చేసి పంచాయతీలను పూర్తిగా నిర్వీర్యం చేసింది అని పంచాయతీలకు నిధులు లేకుండా చేసి సర్పంచులను కేవలం ఉత్సవ విగ్రహాలుగా మిగిల్చింది అన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పల్లెలు అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తుంది అన్నారు.. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు. జనసేన నాయకులు. బిజెపి నాయకులు. అభిమానులు. మహిళా నారీమణులు. ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి నట్టల నివారణ మందులు పంపిణీ



**మాడుగుల అక్టోబర్ నవ భూమి:** మండలం లోని అన్ని గ్రామాల లో నేటి నుంచి ఈ నెల 31 వ తేదీ వరకు గొర్రెలు మేకల కు ఉచితంగా నట్టల నివారణ మందులు పంపిణీ చేస్తామని మాడుగుల ఏరియా పశు వైద్య సంచాలకులు డాక్టర్. వి.చిట్టి నాయుడు మంగళవారం తెలిపారు.నట్టల నివారణ మందులు ద్వారా జీవాలలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి పిల్లలలో మరణాల రేటు తగ్గుతుందని తెలిపారు.అలాగే శరీర బరువు రేటు కూడా వృద్ధి చెందుతుంది అని చెప్పారు. కాబట్టి మండలం లోని ప్రతి గ్రామంలో ఉన్న మేకలు గొర్రెలు పెంపకం దారులు అందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగ పరచుకోవాలని తెలిపారు.

## తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలి.. ఏవో వెంకటకృష్ణ




**వెంకటాపురం,అక్టోబర్ 15 ( నవభూమి)** అద్దంకి మండలంలోని వెంకటాపురం, విప్పర్ల వారి పాలెం గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో వెంకటకృష్ణ పాల్గొని మాట్లాడారు. తుఫాన్ ప్రభావంతో గత రెండు రోజుల నుండి 15 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయిందని ఆయన చెప్పారు. మినుము, మొక్కజొన్న, పొగాకు సాగు చేసిన రైతులు పంటలు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని అన్నారు. ఖరీఫ్ 2024 సంబంధించి ఈ పంట నమోదు చేసిన రైతుల జాబితాను రైతు భరోసా కేంద్రాల వద్ద ఉంచటం జరిగిందని వెంకటకృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు సీత, పశు సంవర్ధక సహాయకులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత ఉత్సవాల్లో పాల్గొన్న.. మంత్రి గొట్టిపాటి





**వేమవరం, అక్టోబర్ 15 ( నవభూమి )** వేమవరం గ్రామంలో శ్రీ దుర్గామాత ఉత్సవాలకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు, ఈ సందర్బంగా స్థానిక తెదేపా నేతలతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ... దసరా నవరాత్రులు పురస్కరించుకుని కనకదుర్గ అమ్మవారిని దర్శించుకోవడం పుణ్యప్రదం అని, అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మనసారా కోరుకున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెదేపా నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామిని మంగళవారం దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి



**మాడుగుల అక్టోబర్ నవ భూమి :** మండలం లోని కె.జె.పురం గ్రామం లో నియోజక వర్గం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కె.జె.పురం జంక్షన్ లో గల వెంకటేశ్వర స్వామి నీ మంగళవారం దర్శించుకున్నారు.గ్రామం లోని పల్లె పండుగ కార్యక్రమానికి వచ్చిన ఆయన ముందుగా స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఆలయ కమిటీ అధ్యక్షుడు రామ కొండలరావు ఆధ్వర్యం లో ఆయనను శాలువాతో సత్కరించి స్వామి వారి పోటో ను బహుమతి గా అందజేశారు.అలాగే మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు టీడీపీ నియోజక వర్గం సీనియర్ నాయకులు పైలా ప్రసాద రావు కూడా స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమం లో గ్రామం లోని కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాంకు ఘన నివాళి



**కర్లపాలెం, అక్టోబర్ 15 ( నవభూమి)** అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ రెవెన్యూ కార్యాలయం వద్ద ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలాం ఫౌండేషన్ చైర్మన్, గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ , పఠాన్ కరిముల్లా, సుభానిఖాన్, షేక్ సుభాని,సైదా,జానీ బాష,జిలాని,గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి విండోను సందర్శించిన ఇతర రాష్ట్రాల సహకార బ్యాంకు బృందాలు

**చొప్పదండి అక్టోబర్ 15 (నవ భూమి):** చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని పశ్చిమ బెంగాల్,ఉత్తర్ ప్రదేశ్,ఆంధ్ర ప్రదేశ్ డి సి సి బి బ్యాంకు బృందాలు మంగళవారం సందర్శించాయి. చొప్పదండి సింగిల్ విండో అభివృద్ధి చెందిన తీరును అడిగి తెలుసుకున్నారు. ముఖ్య అతిధులుగా లక్నో బర్డ్ డీజీఎం శ్రీమతి రజనీ పాండే, ఎఫ్ఎం ప్రశాంత్ దుబే క్షేత్ర సందర్శన నిమిత్తం సంఘానికి వచ్చారు. కార్యక్రమంలో నాబార్డ్ డీడీఎం జయప్రకాష్ , కేడీసీసీబీ డీజీఎం బ్రహ్మానంద రావు సంఘం డైరెక్టర్లు గుర్రం ఆనంద రెడ్డి, లంబు రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## చొప్పదండిలో రైతు నేస్తం



**చొప్పదండి ,అక్టోబర్ 15 (నవ భూమి):** చొప్పదండి మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం రైతునేస్తం కార్యక్రమం నిర్వహించారు. మండలం లోని రైతులకు శనగ పంట , ఇతర పంటల చీడపీడల పై డ్రోన్ వాడకం ,వాటి యొక్క ఉపయోగం పై శాస్త్రవేత్తల చే అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు శ్రీమతి ప్రియాదర్శిని, వ్యవసాయ అధికారి వంశీకృష్ణ, విస్తరణ అధికార్లు రైతులు పాల్గొన్నారు.

## 'బెదిరిస్తున్నావా? కుర్చీలోనుంచి కదపండి చూద్దాం'..

### భూమా వర్సెస్ జగన్

**నంద్యాల–నవభూమి:** కర్నూల్ జిల్లాలో రాజకీయాలు ఒక్కసారిగా వేడుక్కాయి. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, ఆమె మామ జగన్ మోహన్ రెడ్డి మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. భూమా అఖిలప్రియ నంద్యాల పర్యటన ఉద్రిక్తతకు దారి తీసింది. టీడీపీ నేత భూమా అఖిలప్రియ నంద్యాలలో ఉన్న విజయ పాల డైరీ పరిశ్రమను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డైరీలో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఫొటోలు ఉండటంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. జగన్ ఫొటోలను తొలగించి, సీఎం చంద్రబాబు ఫొటోలను ఉంచారు. జగన్ ఫొటోలు పెట్టిన సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ శిలాఫలకాన్ని తొలగించి మురికి కాలువలో పడేసిన వారిని వదిలిపెట్టేది లేదని అఖిల ప్రియ హెచ్చరించారు.

ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ వచ్చిన విషయం తెలుసుకొని విజయ పాల డైరీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి ఆమెకు ఫోన్ చేశారు. తన సీటులో ఎలా కూర్చుంటావని అఖిలప్రియను ప్రశ్నించారు. సిబ్బంది కూర్చోమంటే కూర్చుకున్నానని అఖిల సమాధానం ఇచ్చారు. జగన్ అంతటితో ఆగకుండా.. తనను అడగకుండా కూర్చోడానికి నువ్వెవరంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'గతంలో మా కుర్చీలో మీరు కుర్చేలేదా' అని అఖిల ప్రశ్నించారు. "బెదిరిస్తున్నావా... నన్ను కుర్చీలో నుంచి కదపండి చూద్దాం" అని అఖిల ప్రియ సవాల్ విసిరారు. ఫోన్ సంభాషణ ఒక్కసారిగా రాజకీయ మాటల మంటలు పుట్టించింది.

## ప్రముఖ గైనకాలజిస్ట్ కొత్త ఉషాలక్ష్మి కన్నుమూత

**హైదరాబాద్–నవభూమి:** ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ కొత్త ఉషాలక్ష్మి (91) మరణించారు. గుండెపోటుతో మంగళవారం రాత్రి ఆమె కన్నుమూశారని కుటుంబసభ్యులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరుకు చెందిన డాక్టర్ ఉషాలక్ష్మి.. తెలుగు రాష్ట్రాల్లో అత్యంత పేరొందిన గైనకాలజిస్టుల్లో ఒకరు. ప్రసూతి, గైనకాలజీ ప్రొఫెసర్‌గా హైదరాబాద్‌లోని నీలోఫర్ ఆస్పత్రిలో ఆమె సుదీర్ఘకాలం సేవలందించారు.

69 ఏళ్ల వయసులో రొమ్ము క్యాన్సర్ బారిన పడిన ఉషాలక్ష్మి.. ఆ వ్యాధికి ఎదురొడ్డి విజేతగా నిలిచారు. దీంతో ఆమె కుమారుడు డాక్టర్ రఘురామ్ 2007లో కిమ్స్–ఉషాలక్ష్మి బ్రెస్ట్ క్యాన్సర్ ఫౌండేషన్‌ను స్థాపించారు. ఆ సంస్థ ద్వారా రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రోగులకు అధునాతన వైద్య సేవలందిస్తున్నారు. క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు పింక్ పవర్ రన్ పేరిట ఇటీవల నిర్వహించిన అవగాహన ర్యాలీలో డాక్టర్ ఉషాలక్ష్మిని సీఎం రేవంత్ రెడ్డి సత్కరించారు.

